# ఆంధ్రప్రదేశ్ అమరావతి అభివృద్ధి సంస్థ(ఏపీ ఏడీసీ)

**చైర్‌పర్సను/మేనేజింగ్ డైరెక్టరు వారి కార్యాలయం, కేదారేశ్వరపేట, విజయవాడ-520003.**

**ప్రచురణార్థము**

**తేదీ:-19-01-2017.**

# పవిత్ర సంగమంలో పచ్చదనం సోయగాలు

## పనులు వేగవంతం చేయాలని ఏపీ ఏడీసీ సీఎండీ ఆదేశాలు

పవిత్ర సంగమంలో ఫిబ్రవరి పదో తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న జాతీయ మహిళా పార్లమెంటు సదస్సుకు సుందరీకరణ పనులు ఆంధ్రప్రదేశ్ అమరావతి అభివృద్ధి సంస్థ(ఏపీ ఏడీసీ) చైర్‌పర్సను/మేనేజింగ్ డైరెక్టర్(సీఎండీ) డి.లక్ష్మీపార్థసారథి స్వీయ పర్యవేక్షణలో జరుగుతున్నారు. ఇబ్రహీంపట్నం ల్యాంన్కో కూడలి, పవిత్ర సంగమానికి వెళ్లే ప్రధాన రహదార్లతోపాటు.. ఘాట్ల వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను ఆమె శుక్రవారం ఏడీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న పనులు చూసి సుందరీకరణపై పలు సూచనలు చేశారు. ఈ నెలాఖరు కల్లా పనులు కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. పార్లమెంటు

సదస్సు కంటే ముందుగానే ఈ ప్రాంతాన్ని పచ్చదనంతో కనువిందు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం మీదుగా పవిత్రసంగమం వరకు వచ్చే అతిథులకు కట్టిపడేసేలా ఏర్పాట్లు చేయటంతో పాటు, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా సదస్సు జరిగే వేదిక వద్ద ఆకర్షణీయమైన పలు రకాల పూల మొక్కలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ పర్యటనలో ఏపీ ఏడీసీ అటవీ/నగర పచ్చదన అభివృద్ధి విభాగాధిపతి బి.మురళీకృష్ణ, ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ స్కేప్/ఎన్విరానుమెంట్ విభాగం గ్రూపు డైరెక్టరు డాక్టరు కె.సూర్యనారాయణ, ఏడీసీ అటవీ విభాగం అధికారులు ఎం.ఓబుల్‌రెడ్డి, పి.మారుతీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

------------0------------